మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :306 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 06-04-2025 పేజీలు :8 వెల : 3 రూ

## ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవం!



భారత్–శ్రీలంక సంబంధాలను బలోపేతం కోసం చేసిన కృషికి గుర్తింపుగా, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిష్టాత్మక మిత్ర విభూషణ పురస్కారం ప్రకటించింది శ్రీలంక ప్రభుత్వం. ఇది ప్రధాని మోదీకి లభించిన 22వ అంతర్జాతీయ పురస్కారం. మిత్ర విభూషణ పురస్కారం అనేది దేశాధినేతలకు శ్రీలంక ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పౌర పురస్కారం. కొలంబోలో జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకే ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రధాని నరేంద్ర మోదీకి ప్రదానం చేశారు. శ్రీలంకతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తున్న ప్రపంచ దేశాల నాయకులను గౌరవించడానికి ప్రత్యేకంగా ఈ అవార్డును రూపొందించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం "శ్రీలంక మిత్ర విభూషణ" ప్రదానం చేయాలని నిర్ణయించిందని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను. ప్రధాని మోదీ ఈ గౌరవానికి ఎంతో అర్హులని మేం దృఢంగా విశ్వసిస్తున్నాం" " అని లంక అధ్యక్షుడు దిస్సనాయకే అన్నారు. కాగా పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ గౌరవం కేవలం వ్యక్తిగత గుర్తింపు కాదని, 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవమని అన్నారు. అలాగే పురస్కారం అందించిన శ్రీలంక అధ్యక్షుడికి, ప్రభుత్వానికి, శ్రీలంక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ప్రధాని మోదీ. రెండు పొరుగు దేశాల మధ్య దీర్ఘకాల సంబంధానికి, బలమైన స్నేహానికి ఈ గౌరవం నిదర్శనంగా నిలుస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.




# కేంద్రం గ్రీన్ సిగ్నల్

వరంగల్‌లోని మామ్నూర్‌లో విమానాశ్రయానికి కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత, తెలంగాణలోని మరో నిజాం కాలం నాటి ఎయిర్‌స్ట్రిప్ విమానాశ్రయంగా మారడానికి మరో ముందడుగు పడింది. ఆదిలాబాద్‌లో సివిల్ విమానాశ్రయం ఏర్పాటుకు భారత వైమానిక దళం (%ఞూఖీ%) సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. మామ్నూర్‌తో పాటు ఇది వాస్తవ రూపం దాల్చితే రాష్ట్రానికి ఇది మూడోవ ఎయిర్ పోర్టు కాబోతుందని కేంద్ర మంత్రి, తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. పౌర విమానయాన సేవలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడులకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో ఒకే ఒక విమానాశ్రయం ఉంది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం. అంతకుముందు బేగంపేట విమానాశ్రయం నుంచి పౌర సేవలు కొనసాగాయి. ఇటీవలె మమ్నూర్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలనే ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ూూ×%) కేంద్రం ఇటీవల ఆమోదం తెలిపింది. నిజాం కాలంలో, 1724 నుండి 1948 వరకు అసఫ్ జాహి రాజవంశం హైదరాబాద్ రాచరిక రాష్ట్రాన్ని పాలించిన కాలంలో, మమ్నూర్, ఆదిలాబాద్ ఎయిర్‌స్ట్రిప్‌లు పనిచేశాయి. ప్రాంతీయ కనెక్టివిటీ పథకం ఉడాన్ (ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్) కింద, సుమారు 620 మార్గాలలో, దాదాపు 60 మార్గాలు ప్రస్తుతం హైదరాబాద్‌కు పనిచేస్తున్నాయి. కొత్త విమానాశ్రయాలు మరిన్ని ఉడాన్ మార్గాలను అందించనున్నాయి. మధ్యతరగతి ఖర్చుతో కూడుకున్న రీతిలో విమాన ప్రయాణాన్ని పొందేందుకు వీలు కల్పిస్తోంది కేంద్రం. ఈ క్రమంలోనే ఆదిలాబాద్‌లోని వైమానిక దళ శిక్షణా కేంద్రం ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి ద్వారా స్థానిక సమాజానికి అవకాశాలను కూడా అందిస్తుందని భావిస్తున్నారు. ఆదిలాబాద్‌లోని వైమానిక దళ ఎయిర్‌స్ట్రిప్ పౌర విమానయాన సేవలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలియజేయడంతో ఆదిలాబాద్ ప్రజల చిరకాల స్వప్నం త్వరలోనే సాకారమయ్యే దశకు చేరుకుంది. ఆదిలాబాద్‌లో శిక్షణా సంస్థను ఏర్పాటు చేయాలని మొదట భావించినట్లు %ఞూఖీ% నుండి అధికారిక సమాచారం కాపీని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పంచుకున్నారు. "అయితే, %ఞూఖీ% అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్ నుండి పౌర విమాన కార్యకలాపాల కోసం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చేసిన ప్రతిపాదనకు సూత్రప్రాయంగా అంగీకరించింది.

2లో

## క్షణ క్షణం.. భయం భయం

ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో భూకంపాలు నమోదవుతున్నాయి. నిన్నటి నుంచి మొదలైన భూకంపనలు ఈ ఉదయం కూడా జరుగుతున్నాయి. జపాన్ లో గత 24 గంటల్లో 4సార్లు భూమి కంపించగా, తాజాగా ఈ ఉదయం పలు దేశాల్లో స్వల్ప ప్రకంపనలు సంభవించాయి. అ ఉత్తర భారతంలోనూ భూ ప్రకంపనలు రికార్డవుతున్నాయి. అటు, నేపాల్‌ను శుక్రవారం సాయంత్రం స్వల్ప భూకంపం వణికించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 5.0 గా నమోదైంది. గరా?కోట్‌కు మూడు కి.మీ దూరంలో 20కి.మీ లోతులో భూకంప కేంద్రం రికార్డయ్యింది. ఈ ప్రభావంతో ఉత్తర భారతంలోనూ పలు ప్రాంతాల్లో కొన్ని సెకండ్లపాటు భూమి కంపించింది. ఇక, నేపాల్‌లో శుక్రవారం సాయంత్రం గం. 7.52 సమయంలో ప్రకంపనలు రికార్డయినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. ఆ సమయంలో ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్‌లలో పలు చోట్ల భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. మరోవైపు.. పపువా న్యూ గినియాలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.9గా నమోదు అయింది. పశ్చిమ న్యూ బ్రిటన్ ప్రావిన్స్‌లోని కింబే పట్టణానికి 194 కి.మీ దూరంలో భూకంపం సంభవించినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. 10 కి.మీ దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. దీంతో సునామీ హెచ్చరికలు జారీచేశారు.



## కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం.. ఆ మూడు పార్టీలు ఒక్కటే: ఎంపీ లక్ష్మణ్..



హైదరాబాద్: తెలంగాణలో బీజేపీ ఒక్కటే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని, మిగతా పార్టీలన్నీ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పార్లమెంట్ వేదికగా ఆయా పార్టీల బంధం బయటపడిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బయట తిట్టుకుంటూ ఎంఐఎంతో అంతర్గతంగా కుమ్మక్కై రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు లక్ష్మణ్. చెన్నైలో ఆ రెండు పార్టీలూ ఒకే వేదిక పంచుకోవడంతోనే వారి మధ్య బంధం బయటపడిందని విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీ అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుండటంతో తమకు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమవుతున్నాయని మండిపడ్డారు. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఇద్దరూ కలిసి కుట్రలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా పరోక్షంగా మజ్లిస్ గెలిచేందుకు తోడ్పాటు అందించారని మండిపడ్డారు.

2లో

## సెలెక్షన్ కమిటీ సమావేశానికి కేసీఆర్ గైర్హాజరు



హైదరాబాద్, ఏప్రిల్ 5: హెచ్ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డుమ్మాకొట్టారు. ప్రతిపాదిత పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్ఆర్‌సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్ల స్థానాలు కొంతకాలంగా

2లో

## తెలంగాణలో భారీగా లొంగిపోతున్న మావోయిస్టులు



భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 5: భద్రాద్రి మునుగు జిల్లాలో భారీగా మావోయిస్టులు లొంగిపోయారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన 86 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములుగు జిల్లా పోలీసుల సమక్షంలో సరెండర్ అయ్యారు. వీరిలో 66 మంది పురుషులు, 20 మంది మహిళా మావోయిస్టులు కలిపి మొత్తం 86 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులకు ఒక్కొక్కరికి తక్షణ సహాయం కింద 25 వేల రూపాయలను అందించారు. తెలంగాణ ప్రభుత్వం

2లో

## రాహుల్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: వక్ఫ్ బిల్లుపై వివాదం ఓవైపు కొనసాగుతుండగానే కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్తవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ "ఆర్గనైజర్"లోని కథనాన్ని ఉటంకిస్తూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. క్యాథలిక్ సంస్థలు 7 కోట్ల హెక్టార్ల భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్‌లోని ఆర్టికల్ పేర్కొన్నట్టు రాహుల్ తెలిపారు. "వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను

2లో

## తెలంగాణాలో మరో విమానాశ్రయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

ఈమేరకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఏప్రిల్ 4న రాసిన లేఖలో పేర్కొన్నారు. పౌర విమానయానం, వైమానిక దళ విమానాల కదలికలకు అనువైన ఉమ్మడి వినియోగదారు ఎయిర్‌ఫీల్డ్‌గా ఈ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలని లేఖ సూచించిందని మంత్రి చెప్పారు. పౌర విమానాలకు అనుగుణంగా రన్‌వేను పునర్నిర్మించడం, సివిల్ టెర్మినల్ ఏర్పాటు చేయడం, విమాన ఆప్రాన్ వంటి అదనపు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం వంటివి ముఖ్యమైన పనులలో ఉన్నాయని మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అవసరమైన భూమిని %ూూా×%కి అందించాలని వైమానిక దళ అధికారులు అభ్యర్థించారని కూడా ఆయన అన్నారు. స్థానిక పౌరులు, నాయకుల అభ్యర్థనలకు ప్రతిస్పందనగా, గతంలో చాలాసార్లు రక్షణ మంత్రిని కలిశామని, జనవరి 29, 2025న ఒక లేఖ కూడా రాశానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్‌లోని అందుబాటులో ఉన్న వైమానిక దళ భూమిని వైమానిక దళ స్టేషన్‌గా ఏదైనా ఇతర ఉత్పాదక ప్రజా మౌలిక సదుపాయాల కోసం సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆయనను కోరారు. ప్రజల ఆకాంక్షలు, అనేక అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకుని, ఈ చొరవను సానుకూల ముగింపుకు తీసుకెళ్లడానికి లేఖలు రాయడం ద్వారా కేంద్ర రక్షణ మంత్రి, పౌర విమానయాన మంత్రి ఇద్దరినీ వ్యక్తిగతంగా కలవడం ద్వారా ఈ ప్రయత్నాలు ఫలించాయని కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ తర్వాత వరంగల్, ఆదిలాబాద్‌లలో విమాన సేవలు ప్రారంభమైతే, తెలంగాణ మరిన్ని ఉడాన్ మార్గాల నుండి ప్రయోజనం పొందుతుందన్నారు కిషన్ రెడ్డి. ఇది ప్రయాణీకుల సౌకర్యాన్ని మాత్రమే కాకుండా ఈ ప్రాంతాలలో వర్తక వాణిజ్య అభివృద్ధిని పెంచుతుంది. ఇది మధ్యతరగతి వారికి తక్కువ ఖర్చుతో విమాన ప్రయాణాన్ని పొందేందుకు వీలు కల్పిస్తుంది. గతంలో ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఉండేది, కానీ దానిని సైనిక ప్రయోజనాల కోసమే ఉపయోగించేవారు. కాలక్రమేణా, వివిధ కారణాల వల్ల రక్షణ కార్యకలాపాలు ఆగిపోయాయి. ఈ ఎయిర్‌స్ట్రిప్‌ను ఇప్పుడు పునరుద్ధరించడం వల్ల రక్షణ, పౌర విమానయాన ప్రయోజనాలకు ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణలో భారీగా లొంగిపోతున్న మావోయిస్టులు

కల్పిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా 86 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ఐజీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వీరంతా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారని.. కొత్తగూడెం పోలీసు అధికారులు వారితో ఫ్రెండ్లీగా మాట్లాడి వారిని ఒప్పించారని, నమ్మకం ఏర్పడ్డాకే వీరంతా లొంగిపోయారని తెలిపారు. ప్రభుత్వం తరపున సహాయం కూడా అందించినట్లు ఐజీ చంద్రశేఖర్ తెలిపారు. కాగా.. ఇంత భారీగా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోవడం మావోలకు గట్టి ఎదురుదెబ్బ అనే చెప్పవచ్చు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ చేయూతకు ఆకర్షితులై జనజీవన స్రవంతిలో కలవాలని లొంగిపోయినట్లు పోలీసులు చెబుతున్నారు. ఛత్తీగఢ్‌లో ఆపరేషన్ కగార్ పేరుతో వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీలకు కోలుకోలేని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. వచ్చే మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టు పార్టీలను పూర్తిగా కూకటి వేళ్లతో సహా పెకిలించి వేస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రకటించినట్లుగా మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లలో భారీగా మావోయిస్టుల మృత్యువాత పడ్డారు.

## రాహుల్ సంచలన వ్యాఖ్యలు

ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యత" అని రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఆర్గనైజర్ ఆర్టికల్ ఆధారంగా వచ్చిన ఒక వార్తా కథనాన్ని తన ట్వీట్‌కు రాహుల్ జతచేశారు. వక్ఫ్ సవరణ బిల్లుపై పార్లమెంటులో చర్చ సందర్భంగా పలువులు బీజేపీ నేతలు ఈ బిల్లుకు క్రైస్తవ సంఘాలు, కేరళ కేథలిక్ బిషప్ కౌన్సిల్ మద్దతు తెలిపినట్టు చెప్పారు. దేశంలో వక్ఫ్‌కు 39 లక్షల ఎకరాలు ఉన్నట్టు ఒక అంచనాగా ఉందని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా తెలిపారు. ముస్లింలకు సొతమైన భూములను ఊడలాక్కునేందుకే ఈ బిల్లును అధికార పక్షం ప్రవేశపెట్టినట్టు విపక్షాలు చర్చ సందర్భంగా ఆరోపించాయి. అయితే, ఈ వాదనను అధికార పక్షం తోసిపుచ్చింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచేందుకు మాత్రమే సవరణ బిల్లు తెచ్చామని తెలిపింది.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ 118 జయంతి వేడుకలు

తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి): తిరుమలగిరి మండలం కేంద్రంలోని అంగన్వాడీ సెవెన్ సెంటర్లో బాబు జగ్జీవన్ రావ్ 118వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ కందుకూరి మంగమ్మ మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆండాలు ఆయా ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం.. ఆ మూడు పార్టీలు ఒక్కటే: ఎంపీ లక్ష్మణ్..

ఈ మూడు పార్టీల కుట్రా రాజకీయాలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశం పెద్దగా ప్రయోజనం ఇవ్వకపోవడంతో భాష పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. దానికి కుట్రదారులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేటీఆర్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేసింగ్ విషయంలో ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఆ అంశాలనే పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు.వక్ఫ్ బోర్డు పేరుతో ఏళ్లపాటు పేదల భూములు దోచుకున్నారని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. అలాంటి వారి వల్ల పస్మంద, షియా, బోరా ముస్లిం సమాజాలు ఇంకా పేదరికంలో మగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పేదరికం నుంచి బయటపడేందుకు ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న పనులకు సహకరించాల్సింది పోయి ఆ పార్టీలన్నీ కలిసి వ్యతిరేకించాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలతో ముస్లిం ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. పార్లమెంట్ పాస్ చేసిన వక్ఫ్ బిల్లుపై పేద ముస్లింలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇదో చారిత్రాత్మకమైన బిల్లన్నారు. తెలంగాణలో 77,538 ఎకరాల వక్ఫ్ భూములు ఉంటే ఇప్పుడు 57 వేల ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయని అధ్యయనంలో తేలిందని చెప్పుకొచ్చారు. ఎంఐఎం నేతలు వక్ఫ్ ఆస్తులను నోటరీ డాక్యుమెంట్లతో లీజులకు ఇచ్చి దోచుకున్నారనే విషయం సైతం బట్టబయలు అయ్యిందని అన్నారు. నూతన చట్టం అమలైన తర్వాత బడాబాబులు వక్ఫ్ ఆస్తులు ఎలా దోచుకున్నారో తెలుస్తుందని హెచ్చరించారు. ఎంత మంది అడ్డుపడినా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో చరిత్రాత్మక వక్ఫ్ బిల్లు ఆమోదం పొందిందని ఎంపీ లక్ష్మణ్ చెప్పుకొచ్చారు.

## సెలెక్షన్ కమిటీ సమావేశానికి కేసీఆర్ గైర్హాజరు

పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా ఈరోజు (శనివారం) సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు పలువురు సభ్యులు ఉంటారు.ఈ మూడు కమిటీలో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ సమావేశాలు ముగిశాయి. హెచ్ఆర్సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్‌కు సంబంధించిన సెలెక్షన్ కమిటీ సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు**



సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి): తిరుమలగిరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు శనివారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా తుంగతుర్తి నియోజకవర్గం లో ఎంతోమంది నిరుపేదలకు వరంగా మారిందని అన్నారు గత పాలకుల నిర్లక్ష్యమూలంగా నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలో సీఎం ఆర్ ఎఫ్ పథకం నిరుపయోగంగా మారిందని అన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో జరుగుతున్న ప్రజాపాలన ప్రభుత్వంలో గ్రామస్థాయిలో ఉన్న లబ్ధి దారులకు తాము పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఎందరో వివిధ కారణాలవల్ల ఇబ్బందులకు గురవుతున్న వారికి ఈ పథకాన్ని అందజేస్తున్నామని చెప్పారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం దిగ్విజయంగా కొనసాగుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ లతో తో పాటు అన్ని పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని అని చెప్పారు రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రుణమాఫీ బోనస్ లాంటి పథకాలను అమలు చేశారని అని చెప్పారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు రైతాంగం సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని అని చెప్పారు రైతు భరోసా కింద అర్హులైన రైతులందరికీ అందజేస్తామని ఆయన అన్నారు ఇప్పటికే నాలుగు ఎకరాల వరకు ఉన్న రైతులకు రైతు భరోసా సహాయం అందజేశామని అని చెప్పారు రైతాంగం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు జిల్లా మంత్రుల సహకారంతో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని అని చెప్పారు తాను ఇప్పటివరకు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు మంచినీటి ట్యాంకులు పాఠశాల భవనాలు రోడ్లు మంజూరు చేయించానని అని చెప్పారు రైతుల పంటలు ఎండిపోకూడదని ఉద్దేశంతో గోదావరి జలాలను నిరంతరంగా పంపిణీ చేస్తున్నానని అని చెప్పారు రైతులకు ఈ సీజన్లో గ్రామాల్లో గిట్టుబాటు ధర కల్పన కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అని చెప్పారు రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని అని చెప్పారు.ఈ కార్యక్రమానికీ ముందుగా బాబు జగ్జీవన్ రావు జయంతి పురస్కరించుకుని శాసనసభ్యులు మందుల సామెల్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, డిప్యూటీ తహసిల్దార్ జాన్ మహమ్మద్, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్,జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, జిల్లా యువజన నాయకులు కందుకూరి అంబేద్కర్, కందుకూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు గుగులోతు భాస్కర్ నాయక్, బత్తుల శ్రీను, రాము గౌడ్, కిష్ట నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమప్రసాద్, రామోజీ, నాయిని కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చామంతి నరేష్



తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి): తిరుమలగిరి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ ఆ మహానుభావుడికి తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా ఈ దేశానికి అణగారిన వర్గాలకు అభ్యుదయానికి కృషిచేసిన భారత అమూల్యరత్న గ్రహీత భారత దేశ ఉప ప్రధానిగా సేవలందించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ను తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆఫీస్, దొడ్ల రమేష్, ఆంగోతు రాములు నాయక్, మార్కెట్ యార్డు సిబ్బందులు సురేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, రామోజీ, సంతోష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ తో.. విద్యుత్ ఛార్జీలు ఆదా: శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : సోలార్ ద్వారా సౌర శక్తిని వినియోగిస్తే భూమిపై కర్బన ఉద్గారాలు తగ్గుతాయని, దానివల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ధూబే కాలనీ బాలాజీ నెస్ట్ అపార్ట్మెంట్ లో 8 లక్షల 40 వేల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన 14 కే వి రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ సహజ వనరులను ఉపయోగించుకోవడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. తగ్గిపోతున్న వనరుల తరుణంలో సహజ సిద్ధమైన సౌర శక్తిని వాడుకుని సద్వినియోగం చేసుకుంటూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు 14 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన బాలాజీ నెస్ట్ అపార్ట్మెంట్ అసోసియేషన్ వారిని కార్పొరేటర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, సురేష్, బాలాజీ నెస్ట్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు ఆంజనేయులు యాదవ్, విజయ్ భాస్కర్, విజయ్ కుమార్, కిరణ్, మురళి, దేవేందర్, ఝాన్సీ, జాషువ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం : ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : వేసవి కాలంలో జల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా,తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శనివారం మాదాపూర్ డివిజన్ రాజారాం కాలనీకి చెందిన సీనియర్ నాయకులు రఘునాథ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.



అందరూ ముందుకు వచ్చి స్వచ్ఛందంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, చాంద్ పాషా,అక్బర్ ఖాన్, నాయకులు కార్యకర్తలు,అభిమానులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనికి రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): గ్రామాలలో ఉపాధి హామీ పనులు 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్ ప్రభుత్వంని డిమాండ్ చేశారు,
దేవరుప్పుల మండలంలోని చింత బాయి తండా గ్రామంలో ఉపాధి హామీ ప్రాంతాన్ని పరిశీలించి ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.జిల్లాలో ఉ పాధి లేక పనులు లేక గ్రామీణ పేదలు పట్టణాలకు వలస వెళుతున్నారని గ్రామాలు ఖాళీ అవుతున్నాయని అన్నారు. ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు,జిల్లాలో కూలీలు పనిచేయడానికి సిద్ధంగా ఉ న్నారని. ఉపాధి కూలీలకు పనిముట్లు గడ్డపార, మెడికల్ కిట్లు, మంచినీరు,పనిచేసే చోట్ల నీడ కల్పించాలన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని వారు అన్నారు లేనియెడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ పోరాటాలకు రూపొందిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డిరాజుల నారాయణ, కే లకు, మాలు, శంకర్, హర్య తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక వేడుకలతో మెరిసిన స్టీఫెన్స్ గ్రామర్ హై స్కూల్ వార్షికోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరైన తుంగతుర్తి రవి

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడలో గల స్టీఫెన్స్ గ్రామర్ హై స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా, విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తుంగతుర్తి రవి హాజరై, సంప్రదాయబద్ధంగా దీపప్రజ్వలన చేసి వేడుకలకు శ్రీకారం చుట్టారు.
విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలు, నృత్యాలు, పాటలు తదితర ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రతి ఒక్కరి కృషి స్పష్టంగా కనిపించిన ఈ వేడుకల్లో విద్యార్థుల సృజనాత్మకతకు ప్రేక్షకులు హర్షధ్వానాలతో ప్రతిస్పందించారు.
ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ %–%"ఈ తరం విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉంది. వారు విద్యా బోధనతో పాటు సాంస్కృతిక, సాహిత్య, కళా రంగాల్లోనూ ఎదగాలి. అలాంటి అవకాశాలు కల్పిస్తూ, విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయడంలో స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయం. సమాజ నిర్మాణానికి విద్యతో పాటు నైతిక విలువల బోధన కూడా చాలా అవసరం."
అలాగే, "విద్యార్థులు చిన్ననాటి నుంచే మంచి లక్ష్యాలను




పెట్టుకుని, అవి సాధించేందుకు కృషి చేయాలి. దృష్టి, పట్టుదల, శ్రమ %–% ఇవి జీవిత విజయానికి మార్గం. ఈ స్కూల్ వేదిక అలాంటి లక్ష్య సాధనకు బలమైన పునాది వేస్తోంది," అని అభిప్రాయపడ్డారు. తొలగిపోని మరొక ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావిస్తూ, "గురువులు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదు %–% వారు జీవన మార్గదర్శకులు. విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దడంలో వారి పాత్ర అమూల్యమైనది. అదే విధంగా, తల్లిదండ్రుల మద్దతు లేకుండా ఒక్క విద్యార్థి ముందుకు సాగలేడు. అమ్మ, నాన్నల ప్రేమ, దారితీసే మాటలు విద్యార్థులకు మనోబలాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి," అని అన్నారు.
స్కూల్ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ సిబ్బందిని, తల్లిదండ్రులను, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిన తుంగతుర్తి రవి , ఇలాంటి వేడుకలు నిరంతరం జరుగుతూ ఉండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టలక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగా చారి, పవన్ గౌడ్, స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శిల్పారామంలో అలరించిన రామ కీర్తనలు

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శ్రీరామ నవమి సందర్భంగా మాదాపూర్ శిల్పారామంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అభినయ వాణి నృత్యనికేతన్ నాట్య గురువు బాలాత్రిపురసుందరి శిష్య బృందం "భజ రామం" శ్రీ రామచంద్రమూర్తి పై వివిధ వాగేయకారులు రచించిన రామ కీర్తనలను సమర్పించారు. రామాయణ శబ్దం, తక్కువేమి మనకు నగుమోము, మా రామచంద్రునికి, శ్రీ రామ జయ రామ, కోదండ రాముడవై, కొలువైఉన్నదే అంశాలకు సంయుక్త, శశికళ, దీక్షితులు, నేత్ర, ప్రియా హాసిని, అంబికా, చరణ్, అనన్య, సంజన, ఇషితా , ఐశ్వర్య, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నట్టువాంగం బాల త్రిపురసుందరి, గాత్రం శాస్త్రి , మ్రిదంగం రాజగోపాలాచారి, వయోలిన్ శివ కృష్ణ స్వరూప్, వేణువు మురళి, ప్రదర్శించారు

## తుంగతుర్తి లో ఘనంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 05: తుంగతుర్తి మండల కేంద్రంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకుల నడుమ భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఉప్పల రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి, సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజు, పెద్దబోయిన అజయ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్, కటకం వెంకటేశ్వర్లు, అక్కినపల్లి రాములు, బొంకురి రంజిత్, ఎస్.కె హుస్సేన్ ,అందే పరశురాం, ఉప్పల శ్రీను, కోమ్ము జనార్ధన్, ఎండి అఫ్జల్ ,సందు వంశీ ,ఎస్ కే సిద్ధిక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు**

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) :పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి క్యాంప్ కార్యాలయంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోనగిరియాక స్వామి, మాజీ ఎంపిటిసి జాకీర్, దౌపతి రవి, ఉప్పల ఉప్పలయ్య, కాడబోయిన వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉ మేష్, నడదే చల్మారెడ్డి, గోలి కృష్ణారెడ్డి, భూక్య మల్లేష్, పసునూరి సుధాకర్, జక్కుల గంగరాజు, బబ్బురి బాలరాజు, నాతి పూర్ణచందర్, ఆకుల సంతోష్, కారు పోతుల విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



# జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త

## తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 05: సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోనీ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, కొండగడుపుల వెంకటేష్, బొజ్జ సాయి కిరణ్, బొంకూరి మల్లేష్, గోపగాని వెంకన్న, బొంకూరి శ్రీనివాస్, మల్లెపాక ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# ఫణిగిరి భౌద్ధ క్షేత్రాన్ని సందర్శించిన సూర్యపేట అక్షర స్కూల్ ఉపాధ్యాయ బృందం



నాగారం,నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 5 ) ఫణిగిరి ప్రపంచ బౌద్ధ క్షేత్రాన్ని సూర్యాపేట అక్షర స్కూల్ ఉపాధ్యాయ బృందం శనివారం సందర్శించడం జరిగిందని బోధిసత్వ ఫౌండేషన్ అధ్యక్షులు పులిగిల్ల వీరమల్లు యాదవ్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని వారసత్వ ప్రదేశంగా బుద్ధిష్ట్ సర్క్యూట్ లో చేర్చడం వల్ల అనేక మంది టూరిష్టు లు, స్కాలర్స్ రావడం జరుగుతుంది అని తెలిపారు. త్వరలో అక్షర స్కూల్ యాజమాన్యం, విద్యార్థులతో సందర్శించనున్నట్లు అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు తెలిపారని అన్నారు.అదేవిధంగా ఇతర విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు కూడా ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించి హెరిటేజ్, విజ్ఞాన యాత్రా నిర్వహించనున్నట్లు తెలిపారు.మే నెలలో జరగబోయే హెరిటేజ్ వాక్ ఫణిగిరి బౌద్ధ క్షేత్రంలో ఏర్పాటు చేయుట గురించి టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని త్వరలో కలవనున్నటు తెలిపారు. మ్యూజియం ముందు ఫోకస్ లైట్స్ ఏర్పాటు చేయాలనీ,మ్యూజియం రక్షణ, సంరక్షణ కోసం పోలీస్ పికెటింగ్ నిర్వహించాలని పోలీస్ శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం సిబ్బంది కార్తీక్ వీరన్న పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

## చింతకుంట్ల వెంకన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 5: తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో శనివారం ఎంజిఎన్ఆర్జిఇజిఎస్ నిధుల ద్వారా 10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులను గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఎన్నడూ కూడా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని సంవత్సరం కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంకనే గ్రామాలని సస్యశ్యామలంగా ఉన్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో గొట్టిపర్తి గ్రామంలో కేతిరెడ్డి ఆనకట్ట, సిసి రోడ్డు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ఏ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని సంక్షేమ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోతి యాకన్న, నాయకులు, పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ టాప్

**ప్రశంసలు అందుకున్న మున్సిపల్ కమీషనర్ త్రిళేశ్వర్ రావు**

**ప్రజలందరి భాగస్వామ్యం తోనే నగర సమగ్రాభివృద్ధి**

**మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**




మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పన్నుల వసూళ్లలో మంచి పురోగతి సాధించి రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి స్థానం దక్కించుకున్నది.

ఈ ఏడాది రూ.23.72 కోట్లకుగానూ రూ.20.90 కోట్లువసూలయ్యాయి...దీంతో 88 శాతంతో జిల్లాలో మొదటి స్థానం,కార్పొరేషన్లలో మొదటిస్థానం, రాష్ట్రంలో 10వ స్థానం దక్కించుకుంది. పన్నులు చెల్లించే విషయంలో ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించారు. ఇందుకోసం ప్రత్యేక చర్యలు సైతం తీసుకున్నారు. దీంతో ఈ ఘనతతో పాటు మంచి పురోగతిని సాధించి గుర్తింపు పొందింది. ఇందులోభాగంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ %డ% డైరెక్టర్ డా. శ్రీదేవి ఐ ఎ ఎస్ చేతులమీదుగా పీర్జాదిగూడ మున్సిపల్ కమీషనర్ త్రిళేశ్వర్ రావు జ్ఞాపికను అందుకున్నారు. నగర ప్రజలందరి భాగస్వామ్యంతోనే ఈ ఘనత దక్కిందని తద్వారా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో దోహదపడుతుందని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేయడంతో పాటు సకాలంలో ఆస్తిపన్ను చెల్లించి ఆదర్శంగా నిలిపిన ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్

**తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్**

**చింతకుంట్ల వెంకన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్**



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 05: సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడి అన్నారు.జగీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ నేత, సంస్కరణవాది, పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, కాంగ్రెస్ సేవల అండ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్ ,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండరాజు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం రామ్మూర్తి యూత్ కాంగ్రెస్ నూతనకల్ మండల అధ్యక్షులు అశోక్ యాదవ్, దాసరి శ్రీను పెద్దబోయిన అజయ్ కలకోట్ల మల్లేష్ కటకం వెంకటేశ్వర్లు, బొంకూరి రంజిత్, వెంకన్న, వంశీ ,సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు

# విక్రమార్కునికి కన్నీటి వీడ్కోలు..జనసంద్రమైన వెంపటి

**అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర**

**కడసారి చూపుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన అభిమానులు**

**కళాకారుల ఆటపాటలు, డప్పు సప్పులు, కోలాటాలతో విక్రమార్కుడికి అంతిమ వీడ్కోలు**

**ఎమ్మెల్యే లు మందుల సామెల్, జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు,మాజీ ప్రజాప్రతినిధులు పరామర్శ**

**శోకసంద్రంలో వెంపటి**







నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 5:అనారోగ్యంతో మృతి చెందిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వెంపటి గ్రామం మాజీ సర్పంచ్ దాయం విక్రం రెడ్డి అంత్యక్రియలు శనివారం మండల పరిధిలోని వెంపటి లో నిర్వహించారు. విక్రమ్ రెడ్డి సతీమణి, కుమార్తె ఝాన్సీ రెడ్డి, కుమారుడు పృథ్వీరాజ్ స్థానికులను చూసి బోరున విలపించారు. వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన వందలాది మంది అభిమానులు, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు.భౌతికకాయాన్ని వైకుంఠ రథంలో గ్రామంలో ఊరేగించారు. అనంతరం పాడెలో ఆయన భౌతికకాయాన్ని తరలించగా కుమారుడు పృథ్వీరాజ్ చితికి నిప్పుపెట్టారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్,సూర్యాపేట శాసనసభ్యులు , మాజీ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, పారిశ్రామికవేత్త సంకినేని కృష్ణారావు విక్రమ్ రెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానికుల తోపాటు వందలాది మంది అభిమానులు, పార్టీల నాయకులు, కార్యకర్తలు, డప్పు కళాకారులు, కోలాట కళాకారులు తరలివచ్చి అశ్రు నయనాల మధ్య జై విక్రమ.. జై..జై విక్రమా.. అంటూ విక్రమ్ రెడ్డికి వీడ్కోలు పలికారు.

# పాలకవర్గాల నిర్లక్ష్యమే మహిళలపై అత్యాచారాలకు కారణం

## న్యాయమూర్తుల దగ్గరే మహిళలకు రక్షణ కరువై, కంచే చేను మేసిన విధంగా తయారయింది

## చల్లగుండ్ల శిరోమణి ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## కొత్తపల్లి రేణుక, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 5: పాలకవర్గాలు అవలంబిస్తున్న దివాలా కోరు విధానాల వలన మహిళలపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయ ని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. ఈరోజు కు డ కుడ లెనిన్ నగర్ లో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మనువాద భావజాలాన్ని జీర్ణించుకున్న పాలకవర్గాలు అవలంబిస్తున్న దివారాకోరు విధానాల వలన మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆవేదన చెందారు స్త్రీ అంటే ఒక విలాస వస్తువుగా చూసే భావజాలాన్ని పాలకవర్గాలు పెంచి పోషించడం వలన నాగర్ కర్నూల్ లో యువతిపై అత్యాచారం, హైదరాబాదులో విదేశీ టూరిస్ట్ పై అత్యాచారం ఈ విధానంలో భాగమే అని వారు అన్నారు. అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించలేకపోవడం ఒక ప్రధాన కారణం అన్నారు. కంచే చేను మేసిన చందంగా అత్యాచార బాధితురాలు ఒక న్యాయమూర్తి ముందు తన గోడును వెళ్ళబోసుకుంటే, నీకు ఎక్కడెక్కడ గాయాలైనయో బట్టలిప్పి చూపించమని ఆ జడ్జి అడిగాడు అంటే పరిస్థితి ఎంత దారుణంగా తయారైందో మహిళా లోకం అర్థం చేసుకోవాలని అన్నారు. అధికారంలో ఉన్న ఫాసిస్ట్ భావజాల వర్గం వారు రేపిస్టులను జైలు నుంచి విడుదల చేయించి, ఊరేగింపులు చేసి సన్మానాలు చేస్తుంటే మహిళలకు రక్షణ ఎక్కడ ఉంటుందని వారు ఆవేదన చెందినారు. పసి పాప నుండి పండు ముసలి వరకు వివక్షకు గురవుతున్నారని, అత్యాచారాలకు బలి అవుతున్నారని, ఆ తర్వాత హత్యలకు గురవుతున్నారని కలత చెందారు. శ్రామిక వర్గం మహిళల నుండి సంపన్న వర్గాల వరకు అందరిపై వివక్ష కొనసాగుతూనే ఉందని అన్నారు. పని ప్రదేశంలో శ్రామిక వర్గం మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన చెందారు. ఈ విధానాలకు సోషలిస్టు సమాజంలోనే పరిష్కారం లభిస్తుందని తెలియజేశారు. అందుకే స్త్రీలు పురుషులు సమానంగా జీవించే సమాజం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దోపిడీ పీడనలేని, శారీరక మానసిక హింస లేని సమాజం కోసం జరుగుతున్న ప్రగతిశీల మహిళా పోరాటాలకు ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు సమస్త వర్గాలు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహాయ కార్యదర్శి ఒంటికొమ్ము సంతోషిమాత, కోశాధికారి మోటకట్ల జయమ్మ, నాయకులు ఐతరాజు పద్మ, కట్ట కల్పన, పావని, చందన బోయిన ఆదిలక్ష్మి, పజ్జూరి రేణుక తదితరులు పాల్గొన్నారు

# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





జ నమస్తే హైదరాబాద్ : :గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని,ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కొనియాడారు. శనివారం హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ హనుమకొండ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి,హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ లతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కేఆర్ నాగరాజు,దళిత,గిరిజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని,కార్మిక లోక పక్షపాతి బాబూ జగ్జీవన్ రామ్ అని ఆయన సేవలను స్మరించుకున్నారు. తన జీవితమంతా అంటరానితనం,అసమానతలకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ వాసు చంద్ర,ప్రజాప్రతినిధులు,దళిత, గిరిజన,వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**స్వాతంత్ర్య ఉద్యమంలో బాబూజీ పోరాటం మరువలేనిది**

**కుల వివక్షత నిర్మూలన జగ్జీవన్ రామ్ఎనలేని కృషి చేశారు**

**వ్యవసాయ సంస్కరణల రూపశిల్పి జగ్జీవన్ రామ్**

**జగ్జీవన్ రావ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**డిఆర్డిఏ జిల్లా అధికారి డిఆర్డిఓ కౌసల్యా దేవి**



నమస్తే హైదరాబాద్ : :బాబూ జగ్జీవన్ రామ్ దేశంలో నెలకొన్న అంటరాని తనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత మన దేశంలో నెలకున్న పరిస్థితులను రాజ్యాధికారం ద్వారానే సమూలంగా నిర్మూలించవచ్చని ప్రత్యక్ష ఎన్నికల్లో గెలుపొంది చట్ట సభల్లో బహుజనులకు న్యాయం కోసం పోరాడిన అపర చాణిక్యుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని ఆయన చేసిన సేవలను డిఆర్డిఓ కౌసల్య దేవి కొనియాడారు. శనివారం వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలను సెర్ప్ డిఆర్డిఏ ఉద్యోగులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌసల్యాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ఉప ప్రధానిగా కార్యదక్షుడిగా దేశ ప్రజల మన్ననలను పొంది,అగ్రశ్రేణి నాయకుల్లో ఒకడుగా,భారత స్వాతంత్ర్య ఉద్యమంలోను, నవభారత నిర్మాణంలోను కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1908, ఏప్రిల్ 5న బిహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లా,చాంద్వా గ్రామంలో బసంతీదేవి, శోభిరామ్ దంపతులకు జన్మించి అప్పటి ఆచారాల ప్రకారం 8వ ఏటనే బాల్యం చేసుకున్నారని గుర్తు చేశారు. ప్రాథమిక పాఠశాల విద్య ముగిసిన తర్వాత 1928లో ఆయన కాశీని వదలి కలకత్తాకు వెళ్లి అక్కడ 1931లో బిఎస్సీ డిగ్రీని పొంది,మదన్ మోహన మాలవ్యా,పండిత గోవింద వల్లభ పంత్‌లతో పరిచయం తర్వాత బాబూ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి దళితుల సేవా కార్యక్రమాల్లో నిర్వహించేవారు అన్నారు. 1933లో భార్యా వియోగంతో,1935 జూన్ ఒకటిన కాన్పూర్‌కి చెందిన సంఘసేవకుడు డాక్టర్ బీర్బల్ కుమార్తె ఇంద్రాణిదేవిని జగ్జీవన్‌రామ్ వ్యాహం చేసుకున్నాడు. ఆమె స్వాతంత్ర్య సమరయోధురాలు విద్యావేత్త వీరికీ ఇరువురు సంతానం. కుమారుడు సురేష్. కుమార్తె మీరా. తండ్రి జగ్జీవన్‌రామ్ ఆదర్శాతో కుమార్తె మీరాకుమార్ కేంద్రమంత్రిగా,లోక్‌సభ స్పీకర్‌గా దేశానికి సేవలందించారని అన్నారు. అంతేకాకుండా బాబు జగ్జీవన్ రావు బిహార్ రాష్ట్ర హరిజన సేవా సంఘ కార్యదర్శిగా పనిచేసారు. బిహార్‌లో భూకంపం సంభవించినప్పుడు మహాత్మాగాంధీతో పాటు జగ్జీవన్ రామ్ సహాయ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు తెలిపారు. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, జగ్జీవన్ రామ్,జయప్రకాశ్ నారాయణ్‌లు బిహార్ త్రిమూర్తులుగా పేరు తెచ్చుకున్నట్లు చరిత్ర చెబుతుందని అన్నారు. 1946లో నెహ్రూ నాయకత్వంలో అవిభక్త భారత్‌లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో కార్మికశాఖను నిర్వహించారు. 1948లో హైదరాబాద్‌లో జరిగిన దళిత వర్గాల మహాసభకు ముదిగొండ లక్ష్మయ్య అధ్యక్షత వహించగా,జగ్జీవన్ రామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించినట్లు తెలిపారు. 1952లో నెహ్రూ మంత్రివర్గంలో తపాలాశాఖను, 1956లో రైల్వేశాఖను నిర్వహించారు. తదనంతరం వ్యవసాయశాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవానికి కారణభూతుడై ఆహార ధాన్యాలను నిల్వ చేయడానికి భారత ఆహార సంస్థ(ఎఫ్‌సిఐ),సెంట్రల్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసిన ఘనత బాబు జగ్జీవన్ రావుకే దక్కిందని ఆమె కొనియాడారు. నెహ్రూ అనంతరం లాల్‌బహదూర్ శాస్త్రి,ఇందిరాగాంధీ మంత్రివర్గంలో మళ్లీ కార్మిక, ఉపాధి కల్పనాశాఖలు లభించాయి. 1967లో వ్యవసాయశాఖకు మారి వ్యవసాయశాఖను సమర్ధవంతంగా నిర్వహించారన్న పేరు సంపాదించుకున్నారు. ఇందిరాగాంధీ పక్షాన ఉంటూ 1969లో బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో జగ్జీవన్ రామ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. తర్వాతి కాలంలో ఆయన రక్షణ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. 1976లో దేశంలో విధించిన అత్యవసర పరిస్థితికి నిరసనగా కాంగ్రెస్ పార్టీకి, మంత్రిపదవికి రాజీనామా చేశారు. తర్వాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ అనే పార్టీని స్థాపించారు. 1977 లో మొరార్జీదేశాయ్ ప్రధానమంత్రిగా కేంద్రంలో జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమయంలో జగ్జీవన్‌రామ్ కేంద్ర రక్షణ శాఖామంత్రిగా విధులు నిర్వహించారు. అంతేగాక,1979 జనవరి 24న డిప్యూటీ ప్రధానమంత్రిగా జగ్జీవన్‌రామ్ బాధ్యత స్వీకరించారు. బాబూ జగ్జీవన్ రామ్ ప్రజాభిమానం, సమాజం దళిత జాతుల పట్ల అవలంభించే అంటరానితనం,వారికీ జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం జరపటానికి దళిత ప్రజలను సంఘటిత పరుస్థూ ఒక కార్యకర్తగా అయన ప్రజా జీవనంలోకి అడుగుపెట్టారు. ఆయన దళిత జాతికి అందించిన సేవలను గుర్తు చేశారు. 1930 లో గాంధీజీ సత్యాగ్రహోద్యం ఆరంభించినపుడు బాబూజి పాల్గొన్నారు. ఎన్నోసార్లు లాఠీ దెబ్బలు తిన్నారు. ఒకవైపు సత్యాగ్రహం,మరోవైపు దళిత సమాజ సంస్కరణ కార్యక్రమం చేపట్టారు. 1977 మార్చి 6న గుంటూరులో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగాన్ని వినడానికి అప్పటికిగత 38 ఏళ్లలో ఎన్నడూ రానంతమంది జనం వచ్చారు.

# సంఘసంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి

## రాయపర్తి ఎస్ఐ కొంగ శ్రావణ్ కుమార్



నమస్తే హైదరాబాద్ : :స్వాతంత్ర్య సమరయోధుడిగా,సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ సేవలు ఎనలేనివని,ఆయన ఆశయ సాధనకు నేటి తరం యువత ముందుకు రావాలని స్థానిక ఎస్ఐ కొంగ శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబూ జగ్జీవన్ రామ్ శాశ్వత విగ్రహాల కమిటీ అధ్యక్షులు దళిత రత్న అయిత మల్లేష్ ఆధ్వర్యంలో దేశ తొలి మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎస్ఐ శ్రావణ్ కుమార్,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు కలిసి ఆ మహనీయుడికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి కొయ్యాడ చంద్రమోహన్,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కో కన్వీనర్ రాజయ్య ,మండల నాయకులు తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి,బద్దం వేణుగోపాల్ రెడ్డి,బందెల బాలరాజ్,ఐత సాంబయ్య,గారే బిక్షపతి,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,సిలువేరు సాయిగౌడ్, ముద్రబోయిన సుధాకర్,చందు రామ్,సంధి దేవేందర్ రెడ్డి,గజవెల్లి ప్రసాద్,గబ్బెట యాకయ్య, ఎండీ యూసఫ్,కోలా సంపత్,ఎండీ అక్బర్, ఎల్లస్వామి,చందు సతీష్,ఉబ్బని సింహాద్రి,బల్లెం యాదగిరి, జలగం రవి,ఉబ్బని కిషోర్,గారే నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడు జగ్జీవన్ రామ్

## డీసీసీ భవన్ లో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు,ఎమ్మెల్సీ సారయ్య,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణ





నమస్తే హైదరాబాద్ : దేశ స్వాతంత్య్ర సమరయోధుడు,సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని,దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడు బాబూజీ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.శనివారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన వహించగా మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావు లతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని,కార్మిక లోక పక్షపాతి బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.తన జీవితమంతా కూడా అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్,ఏఐసీసీ సభ్యులు పులి అనిల్ కుమార్,ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,మండల,డివిజన్,గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పిఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా పరామర్శ



నమస్తే హైదరాబాద్ : :అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతురాలి కుటుంబాన్ని వర్ధన్నపేట పిఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా పరామర్శించారు.వర్ధన్నపేట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన చిన్నాల యశోద (82) అనారోగ్యంతో శనివారం మృతిచెందగా విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా మృతురాలి స్వగృహణికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి భౌతిక కాయం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నమస్తే హైదరాబాద్ : భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా పలువురు నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న,జోగుల కుమారస్వామి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తాల్లపెల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరుపట్ల సాయికుమార్,గుంటి కుమారస్వామి,మల్లెపాక సమ్మయ్య,జోగుల పరుశురాములు,తాండ్ర ప్రభాకర్,గడ్డం సమ్మయ్య, రాజు,బాబు,శ్రీకాంత్,రమేష్,రాజశేఖర్,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ ఫోటో పెట్టాల్సిందే..

## రేషన్ బియ్యం ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే

## కేవలం ఒక్క కిలో ఇచ్చి గొప్పలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం

## బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్





నమస్తే హైదరాబాద్ : :రేషన్ షాపుల వద్ద భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ డిమాండ్ చేశారు. సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రేషన్ దుకాణాలను శనివారం భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు. బియ్యం ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమేననంటూ రేషన్ లబ్ధిదారులకు వివరించారు.షాపుల వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చిత్రపటాల ఏర్పాటు చూసి,ప్రధాని మోదీ చిత్రపటం ఏర్పాటు చేయకపోవడంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, కేంద్రానికి అనకూలంగా నినాదాలు చేశారు.

అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ రేషన్‌కార్డు లబ్ధిదారుడికి కేంద్రం బియ్యం సరఫరా చేస్తోందన్నారు.కార్డులోని ప్రతీ సభ్యుడికి కేంద్రం ఐదు కిలోలు ఇస్తే రాష్ట్రం కేవలం ఒక్క కిలో జతచేసి ఆరు కిలోలు ఇస్తోందని వెల్లడించారు.ఒక్క కిలో ఇచ్చినందుకే రాష్ట్ర ప్రభుత్వం తమ ఫోటోలు పెట్టుకుంటే,సింహ భాగంగా ఇస్తున్న కేంద్రం ప్రభుత్వం ఫోటో ఎందుకు పెట్టరని ప్రశ్నించారు.ఇదెక్కడి న్యాయం అంటూ మండిపడ్డారు.సొమ్మొకడిది సోకొకడిదిలా ఉందని ఎద్దేవా చేశారు.రాష్ట్రం ఇచ్చే కిలో బియ్యానికి ఇంతగా హంగుఆర్భాటాలు చేయడం సిగ్గుచేటన్నారు.ప్రతీ రేషన్ లబ్ధిదారుడికి న్యాయం జరగాలనే వన్ నేషన్.. వన్ రేషన్ విధానాన్ని మోదీ తీసుకురావడంతో సత్ఫలితాలు వస్తున్నాయని గంట రవికుమార్ స్పష్టం చేశారు.ఇప్పటికైనా మోదీ చిత్రపటాలను రేషన్ దుకాణాల వద్ద ఏర్పాటు చేయకుంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

### బీఆర్ఎస్‌లానే.. కాంగ్రెస్..

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తోందని రవికుమార్ ఆరోపించారు. కేంద్రం లబ్ధిదారులకు బియ్యం ఇస్తున్నా అంతా తామే ఇస్తున్నామని,కేంద్రం ప్రస్తావన కూడా తీసుకురావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బీఆర్ఎస్,నేడు కాంగ్రెస్ ప్రజల్ని తప్పుతోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని,బీఆర్ఎస్‌కు కర్రుకాల్చి వాత పెట్టినట్టు కాంగ్రెస్ కూడా పెడతారన్నారు.

### ఆరు గ్యారెంటీలు ఏమాయే...

కాంగ్రెస్‌కు పాలించడం చేతకావడం లేదని,గొప్పలు చెప్పిన ఆరు గ్యారెంటీల హామీలు ఏమాయే అంటూ రవికుమార్ నిలదీశారు.15నెలలు దాటినా ఇంకా దాటవేత ధోరణి ఎందుకని ప్రశ్నించారు.ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేసిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి తన అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రజల్ని భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. హైడ్రా,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు లాక్కోవాలని చూడడం ఇందుకు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు,బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# చిన్నాల దేవేందర్ కు కాంగ్రెస్ నేతల పరామర్శ

## పరామర్శించిన ఎద్దు సత్యనారాయణ,పోశాల వెంకన్న,కుల్ల యాకాంతం,సాయి కుమార్

నమస్తే హైదరాబాద్ : :కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిన్నాల దేవేందర్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, మండల నాయకులు మరుపట్ల సాయికుమార్ లు పరామర్శించారు.మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నాల దేవేందర్ మాతృమూర్తి చిన్నాల యశోద (82) శనివారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, మండల నాయకులు మరుపట్ల సాయికుమార్ లు మృతురాలి స్వగృహణికి చేరుకొని భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వలి భాషా,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.



# నాటు సారాయి కేంద్రాలపై ఎక్సైజ్ పోలీసుల దాడి

## ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు



**నమస్తే హైదరాబాద్ :** నాటు సారాయి కేంద్రాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్,డిపిఈఓ వరంగల్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీసులు స్టేషన్ పరిధిలోని పర్వతగిరి రాయపర్తి మండలాలలో నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించారు ఈ దాడులలో పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు నారాయణపురం రాయపర్తి మండలంలోని కన్యా నాయక్ తండ మైలారం గ్రామంలో నాటు సార్ ఐ కేంద్రాలపై దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ స్వరూప తెలిపారు. వారి నుండి 30 లీటర్ల నాటు సారాయి,4 మొబైల్ ఫోన్లు,టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు సరిత,గంగాధర్,హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్,సిబ్బంది రమేష్ బాబు,బాబు,మానస, వంశీకృష్ణ,రమేష్ బాబు, ఇర్ఫాన్,తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్



**నమస్తే హైదరాబాద్ :** :వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కరిజం జాక్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు ఆరూరి రమేష్ విచ్చేసి బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ బాల్యం నుంచి ఎన్నో వివక్షతలకు గురై పాఠశాలలో అనేక కష్టాలను ఓర్చి స్వశక్తి పై చదువుకొని కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పట్టా సంపాదించారని తెలిపారు.అనేక సామాజిక పోరాటాలలో ప్రధాన పాత్ర పోషిస్తూ తొలిసారి 1936లో శాసనమండలికి రిజర్వ్ సీటుకు నామినేట్ అయ్యారని గుర్తు చేశారు.1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు కూడా వెళ్లారని,1946 లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో కార్మిక శాఖను నిర్వహించారని తెలిపారు. అంబేద్కర్ ను అమితంగ అభిమానించి,గౌరవించి ఆయన విధానాలను,సూచనలను అమలు పరిచేందుకు రాజ్యాంగ సభలలో కీలక పాత్ర పోషించారాని కొనియాడారు.అంబెద్కర్ తర్వాత రాజ్యాంగాన్ని,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ వచ్చిన గొప్ప నాయకులు జగ్జీవన్ రామ్ అని, ఎవరికీ సాధ్యపడనంతగా స్వాతంత్రానంతరం 50 ఏళ్ల పాటు పార్లమెంటు సభ్యులుగా,33 సంవత్సరాల పాటు మంత్రిగా అనేక శాఖలు నిర్వహించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు పాకిస్తాన్ పై యుద్ధంలో మన దేశం విజయం సాధించింది అంటే...! అది ఆయన ఘనతేనని గుర్తు చేశారు. ఆయన 1977లో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని వ్యతిరేకించిన తర్వాత మొరార్జి దేశాయ్ క్యాబినెట్లో జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా వ్యవహరించారని పేర్కొన్నారు.ఘనమైన చరిత్ర కలిగిన ఆ మహనీయునికి జోహార్లు అర్పిస్తూ ఆయనకు భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీధర్(గ్యాస్),డాక్టర్ కుమార స్వామి,ఇలబెల్లి ఆనందం,తుమ్మల శ్రీధర్,తుమ్మల రమేష్ బాబు,పూజారి రఘు,వనం రెడ్డి,సిలివేరు కుమారస్వామి,తుమ్మల యాకయ్య,మార్గం బిక్షపతి,కొండేటి సత్యం,గాడిపెల్లి రాజేశ్వర్ రావు, అంగోతు భిక్షపతి,గోధుమల మధు,మార్త సారంగపాణి,పెద్దూరి రాజు,పిట్టల రాజు,సిలివేరు రాజు,ఎలికట్టే ముత్తయ్య,ఎలికట్టే యాకయ్య, శేఖర్,కొండేటి మధు,వెంకన్న,రాము,శ్రీను తదితరులు,అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శ





**నమస్తే హైదరాబాద్ :** :ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు అరూరి రమేష్ పరామర్శించారు.వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్ కౌన్సిలర్ కోదాటి పద్మ దేవేందర్ తల్లి కోదాటి కౌసల్య ఇటీవల మరణించగా శనివారం మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదేవిదంగా వర్ధన్నపేట పట్టణానికి చెందిన 2 వ వార్డు మాజీ కౌన్సిలర్ తోటకూరి రాజమణి అత్తమ్మ జూలూరి సరోజన ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి,పి ఏ సి ఎస్ డైరెక్టర్ మార్త సారంగపాణి,మాజీ ఐనవోలు దేవస్థానం చైర్మన్ సిలివేరు కుమారస్వామి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్,తుమ్మల యాకయ్య,బీజేపీ నాయకులు గాడిపెల్లి రాజేశ్వర్,బీజేపీ పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజుకుమార్,తోటకూరి శ్రీధర్, పూజారి రఘు,అంగోతు బిక్షపతి,ఇలబెల్లి ఆనందం, తదితరులు ఉన్నారు.

# మరో స్వాతంత్ర ఉద్యమంలా రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

## రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

## పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** :రాజ్యాంగ పరిరక్షణకు మరో స్వాతంత్ర ఉద్యమంలా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని 1,2 వార్డులలో పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,జై బాపు,జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను నియోజకవర్గం కోఆర్డినేటర్ కూచన రవళి ప్రారంభించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని అందరిచే ప్రతిజ్ఞ చేశారు.ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి,ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామన్నారు.పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.మతతత్వ రాజకీయాలకు పాల్పడుతూ,రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న బిజెపి ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.దేశవ్యాప్తంగా ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకు తీసుకెళు_న్నామన్నారు.మహాత్మా గాంధీ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలు కాపాడుకుంటూ ఉద్యమిద్దామన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర ద్వారా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందే విధంగా యాత్ర కొనసాగిస్తున్నామన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి



**నమస్తే హైదరాబాద్ :** :వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన్ కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, బీసీ సంఘం సీనియర్ నాయకులు మచ్చ రాజు, బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త,రాజకీయవేత్త, భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడని గుర్తు చేశారు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మిక శాఖా మంత్రిగా,భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పనిచేసారన్నారు.దేశంలోనే ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తూ దళిత అభ్యుదయ వాదిగా దళితుల ఆశా కిరణంగా దేశంలో ఎన్నో చట్టాలను ప్రవేశపెట్టిన ఘనత బాబూ జగ్జీవన్ రామ్ కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్,బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్,తెలంగాణ అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు నందిపాక భాస్కర్, మాదిగ ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జనగాం చంద్రమౌళి,అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు బాబు,జంగిలి భాస్కర్,రాజు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సినిమా



# ఎన్టీఆర్ అంటే నాకు చాలా ఇష్టం.

యంగ్ రెబల్ స్టార్ ఎన్టీఆర్ ఇటీవలే దేవర సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులో తారక్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా తర్వాత తారక్ ప్రస్తుతం వార్ 2 చిత్రంలో నటిస్తున్నారు. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ తోపాటు బీటౌన్ హీరో హృతిక్ రోషన్ సైతం ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో తారక్ రా ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ఈ మూవీ అప్డేట్స్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ గురించి బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు.తాజాగా ఓ ఈవెంట్ లో పాల్గొన్న హృతిక్ రోషన్ వార్ 2 సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ మూవీ ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతుందని మరోసారి స్పష్టం చేశారు. అలాగే తారక్ గురించి మాట్లాడుతూ.. “నాకు ఇష్టమైన సహనటుడు ఎన్టీఆర్. అతడు గొప్ప నటుడు. మంచి టీమ్ మేట్. మా సినిమా అద్భుతంగా వచ్చింది. ఒకపాట మినహా వార్ 2 సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఆగస్ట్ 14న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న” అని అన్నారు. దీంతో అక్కడున్నవారంత ఫుల్ ఖుషీ అయ్యారు.గతంలో స్పై థ్రిల్లర్ యాక్షన్ డ్రామాగా వచ్చిన వార్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. ఇందులో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా నటించారు. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు. అదే వార్ 2. ఇందులో హృతిక్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.



# తలనొప్పి ఎందుకు వస్తుంది..?



మారుతున్న వాతావరణం లేదా తక్కువ నిద్ర కారణంగా తలనొప్పి రావడం సర్వసాధారణం.. కానీ మీరు చాలా కాలంగా తలనొప్పితో బాధపడుతుంటే దానిని విస్మరించకూడదు. ఇది అనేక వ్యాధుల లక్షణం కావచ్చు. తలనొప్పి మైగ్రేన్ వల్ల కావచ్చు లేదా బ్రెయిన్ ట్యూమర్ వల్ల కావొచ్చు.. అయితే.. మైగ్రేన్ అనేది నేడు ఒక సాధారణ సమస్యగా మారుతోందని.. ఇది మహిళల్లో ఎక్కువగా సంభవిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మైగ్రేన్ నొప్పి సాధారణంగా తలలో ఒక వైపున వస్తుంది.. తరచుగా వాంతులు వంటి లక్షణాలను కూడా కలిగి ఉంటుంది.

హార్మోన్ల మార్పులు, జన్యుపరమైన అంశాలు కూడా కూడా మైగ్రేన్ ను ప్రేరేపిస్తాయి. మైగ్రేన్ అత్యంత సాధారణ లక్షణం తలనొప్పి.. సాధారణం నుంచి తీవ్రంగా మారుతుంది.. కంటి సమస్యలు కూడా మైగ్రేన్ సాధారణ లక్షణం.. ఇది కాకుండా, అనేక వ్యాధులు కూడా తలనొప్పికి ఒక సాధారణ కారణం. సైనసైటిస్, మెనింజైటిస్ లాగా తలనొప్పికి కారణమవుతాయి. తలకు తీవ్రమైన గాయం కారణంగా కూడా తలనొప్పి కొనసాగుతుంది. తలనొప్పి కారణంగా, కళ్ళు, తల చుట్టూ ఉన్న ఇతర కండరాలలో కూడా నొప్పి కొనసాగవచ్చు.

మీకు చాలా కాలంగా తలనొప్పి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి..

మీకు వారానికి ఒకటి లేదా రెండుసార్లు తలనొప్పి వస్తే అది సర్వసాధారణం.. కానీ తలనొప్పి.. ప్రతిరోజూ ఉన్నా.. ఉదయం నిద్రలేచిన తర్వాత తలనొప్పి మరింత తీవ్రంగా ఉన్నా .. దానితోపాటు వాంతులు లేదా దృష్టి మసకబారడం వంటి సమస్యలు ఉంటే ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి.

ఇది మైగ్రేన్ లేదా బ్రెయిన్ ట్యూమర్ లక్షణం కావచ్చు.. కణితి (ట్యూమర్) ఒక ప్రాణాంతక వ్యాధి. ఉదయం నిద్రలేచిన తర్వాత నిరంతర తలనొప్పి.. తీవ్రమైన తలనొప్పి ఈ వ్యాధి సాధారణ లక్షణాలు.. కానీ ప్రజలు దీనిని తరచూ విస్మరిస్తారు.. దీని కారణంగా ఇది తరువాత తీవ్రమైన సమస్యగా మారుతుంది. మెదడు కణితి ప్రాణాంతకం కావచ్చు.

అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి రావడం బ్రెయిన్ స్ట్రోక్ లక్షణం కావొచ్చు..

మీకు అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి వచ్చినా.. వాంతులు అయినా.. దృష్టి మసకబారినట్లు అనిపించినా.. మాట్లాడటంలో ఇబ్బంది ఉంటే.. ఇవి బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు కావచ్చు. బ్రెయిన్ స్ట్రోక్ అంటే మెదడుకు రక్త సరఫరా సరిగ్గా లేకపోవడం.. దీని కారణంగా మెదడు కణాలు చనిపోవడం ప్రారంభమవుతాయి. ఇది తక్షణ వైద్య సహాయం అవసరమయ్యే తీవ్రమైన వైద్య అత్యవసర పరిస్థితి.. కావున ఇలాంటి విషయాలను విస్మరించకుండా వెంటనే వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది..

# అమ్మకాల్లో చేతక్ ఈవీ నయా రికార్డులు..



బజాజ్ ఆటో కంపెనీ సంబంధించిన చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ఈ-స్కూటర్‌గా నిలిచింది. మార్చి 2025లో అమ్మకాలు 34,863 యూనిట్లకు చేరుకున్నాయి. ఈ విజయం స్థిరమైన మొబిలిటీ సొల్యూషన్స్ వైపు స్పష్టమైన వినియోగదారుల ధోరణిని తెలియజేస్తుందని నిపుణులు చెబుతున్నారు. భారతీయ ఎలక్ట్రిక్ వెహికల్ మార్కెట్‌లో బజాజ్ ఆటో వ్యూహాత్మక విధానాన్ని అవలంభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో మార్చి 2025లో బజాజ్ ఆటో చేతక్ కోసం ఇప్పటివరకు అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసింది. ఈ ఒక్క నెలలోనే 34,863 యూనిట్లను పంపిణీ చేసింది సగటున రోజుకు 1,124 బజాజ్ చేతక్ స్కూటర్లు దేశంలో అమ్ముడయ్యాయి. ఈ అత్యుత్తమ పనితీరు ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో వార్షిక అమ్మకాలకు దోహదపడింది. ఇప్పటిదాకా బజాజ్ చేతక్ ఈవీ మొత్తం అమ్మకాలు 230,761 యూనిట్లను అధిగమించాయి. ఇది గత సంవత్సరం 1,06,624 యూనిట్ల అమ్మకాలతో పోలిస్తే 116 శాతం గణనీయమైన వృద్ధిని సూచిస్తుంది. బజాజ్ ఆటో కంపెనీ 2025 ఆర్థిక సంవత్సరంలో 20 శాతం మార్కెట్ వాటాను నివేదించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 11 శాతం నుంచి దాదాపు రెట్టింపు అయ్యింది. ఈ పెరుగుదలకు ఈ సంవత్సరం తీసుకున్న అనేక చురుకైన చర్యలు కారణమని చెప్పవచ్చు. ముఖ్యంగా డిసెంబర్ 2024లో కొత్త 35 సిరీస్‌ను ప్రవేశపెట్టడం వల్ల వినియోగదారుల నుంచి మంచి ఆదరణ లభించింది.

టీవీఎస్‌టీవీఎస్ రెండవ అతిపెద్ద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారుగా ఉంది. టీవీఎస్ ఐక్యూబ్ అమ్మకాలు 30,453 యూనిట్లకు చేరుకున్నాయి. అంటే దాదాపు 23 శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. 2025 ఆర్థిక సంవత్సరంలో టీవీఎస్ 2,37,551 యూనిట్లను విక్రయించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో 1,83,189 యూనిట్లతో పోలిస్తే 30 శాతం పెరిగి 21 శాతం మార్కెట్ వాటాను సాధించింది.ఓలా ఎలక్ట్రిక్

ఓలా ఎలక్ట్రిక్ మూడు సంవత్సరాలుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్‌లో అగ్రగామిగా ఉంది. మార్చి 2025లో ఇది 23,430 యూనిట్లను విక్రయించింది. అంటే మార్కెట్‌లో 18 శాతం వాటాను కైవసం చేసుకుంది. ఫిబ్రవరిలో నాలుగో స్థానానికి పడిపోయిన తర్వాత తిరిగి మూడో స్థానాన్ని పొందింది.

ఏథర్ ఎనర్జీమార్చి 2025లో ఏథర్ ఎనర్జీ 15,446 ఈ-స్కూటర్లను విక్రయించి 12 శాతం మార్కెట్ వాటాతో 4వ స్థానంలో నిలిచింది. ఈ కంపెనీ మొత్తం 1,30,913 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 20 శాతం పెరుగుదల, 11.40 శాతం మార్కెట్ వాటాను సాధించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో 11.50 శాతం నుంచి కొద్దిగా తగ్గింది.

హీరో మోటోకార్ప్ హీరో మోటోకార్ప్ 2025 ఆర్థిక సంవత్సరంలో 7,977 యూనిట్ల రికార్డు నెలవారీ రిటైల్ పనితీరును సాధించింది. అక్టోబర్ (7,350 యూనిట్లు), నవంబర్ 2024 (7,344 యూనిట్లు)లను అధిగమించింది. దీనితో మొత్తం 48,668 యూనిట్లకు చేరుకుంది, ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 175 శాతం గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది.

# ధోని ఫ్యాన్స్‌కు బ్యాడ్‌న్యూస్.. ప్లేఆఫ్స్ నుంచి చెన్నై ఔట్..

ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ టీం చెన్నై సూపర్ కింగ్స్ %ఖూా% 2025లో ఆశించిన విధంగా ఆడలేకపోతోంది. నాల్గవ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఆ జట్టు 25 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ విధంగా చెన్నై మొదటి నాలుగు మ్యాచ్‌ల్లో మూడింటిలో ఓడిపోయింది. ఆ చెన్నై జట్టు ఇంకా ప్లేఆఫ్స్‌కు చేరుకోగలదా అని క్రికెట్ అభిమానుల మనస్సులలో ఒక ప్రశ్న తలెత్తుతోంది. ఎందుకంటే, ప్రస్తుత ఆటతీరును చూస్తుంటే చెన్నై ప్లేఆఫ్ ఆశలు చాలా తక్కువగా ఉన్నాయి.ముంబై ఇండియన్స్‌పై 4 వికెట్ల విజయంతో చెన్నై ఈ సీజన్‌ను ప్రారంభించింది. కానీ, తర్వాతి మూడు మ్యాచ్‌ల్లో ఓటమిని ఎదుర్కోవాల్సి వస్తుందని ఎవరు ఊహించలేదు. కాగితంపై బలంగా కనిపించిన ఈ జట్టును రాయల్ చాలెంజర్స్, రాజస్థాన్ రాయల్స్, ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ కూడా ఓడించాయి. దీంతో చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించడం కష్టంగా కనిపిస్తోంది.

చెన్నై ఇప్పటికీ టాప్ 4లో స్థానం సంపాదించగలదా? ప్రస్తుత పరిస్థితి ప్రకారం చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో ఉంది. ఐపీఎల్ లీగ్ దశలో ఒక జట్టు 14 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. అంటే చెన్నైకి ఇంకా 10 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్లేఆఫ్ అర్హత గురించి మాట్లాడుకుంటే, మునుపటి సీజన్ల ప్రకారం, ప్లేఆఫ్ టికెట్ పొందడానికి ఒక జట్టు కనీసం 7 లేదా 8 మ్యాచ్‌లను గెలవాల్సి ఉంటుంది. దీని అర్థం చెన్నై తన ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే మిగిలిన 10 మ్యాచ్‌లలో కనీసం 6 లేదా 7 గెలవాలి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..